668669 తంజావూర్ 439935 తంజావూర్

రెండు కన్సోలేషన్ బహుమతులు రు. 2,000 వంతున.
668668 668670 439934 439936

రెండు రెండవ బహుమతులు రు. 10,000 వంతున.
069499 మధురై 048779 రామనాడ్
478707 తంజావూర్ 336825 తంజావూర్

నాల్గు కన్సోలేషన్ బహుమతులు రు. 1,000 వంతున.
069498 438706 048778 336824
069500 438708 048780 336826

రెండు మూడవ బహుమతులు రు. 5,000 వంతున.
726992 కోయంబత్తూర్ 481642 కోయంబత్తూర్
846328 తిరునల్వేలి 541984 సౌత్ ఆర్కాట్

నాల్గు కన్సోలేషన్ బహుమతులు రు. 200 వంతున.
726991 846327 481641 541983
726993 846329 481643 541985

నలభై నాల్గవ బహుమతులు రు. 1,000 వంతున.
017336 304530 603020 036892 343217 739351
043636 341630 606380 061588 344150 768408
054800 357306 646169 067187 393178 783706
118771 368601 647799 123584

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ శు. షష్ఠి : గురువారం

1982 సం. సెప్టెంబరు 23 గురువారం, తు. షష్ఠి సా. 6.02 అనూ: వ. 2.18, వర్జ్యం : రా. 8.33 మొదలు 10.20 వరకు.

1982 వ సం. సెప్టెంబరు 24, శుక్రవారం తు. సప్తమి రా. 8.21, జ్యేష్ఠ : సా. 5.04, వర్జ్యం: రా. 2.05 మొదలు 3.53 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ శు. షష్ఠి : గురువారం

వృద్ధనాయకుల పలుకుబడి ఎంత ?

దేశంలోని ప్రతిపక్షాల పరిస్థితి [తమిళనాడు అన్నా ద్రావిడ మున్నేట్ర కళగమ్, పశ్చిమబెంగాలు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ లని తీసివేస్తే] ఏమంత బాగాలేదు. ప్రతిపక్షాల నాయకులు కొందరు మాత్రం విశిష్ట వ్యక్తులుగా పేరు పొందారు. వీరిలో శ్రీయుతులు మొరార్జి దేశాయ్, చరణసింగ్, జగజీవనరామ్‌లు ప్రధములు. ఈ ముగ్గురూ వృద్ధులే. శ్రీ దేశాయి సంగతి వేరు. ఆయన కొన్ని నియమాలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకొంటున్నట్లు తోస్తుంది. ఇక రాజకీయాల సంగతి తీసుకుంటే ఆయన కొన్ని నియమాలు పాటించి తమ పేరు పోగొట్టుకున్నారనిపిస్తుంది కి॥ శే॥ పండిత నెహ్రూ, ఆయన వారసులూ కూడా దీనికి తోడు పడ్డారు. శ్రీ చరణసింగ్ భారతదేశం యొక్క ఉత్తరప్రాంతంలో మంచి పేరుకలవారే కాని, అవకాశవాదపు విధానాలవలన ఆయన కీర్తికి బాగా దెబ్బతగిలింది. ఆయన పట్టుదల మనిషి కావటంచేత కూడా లోకదళ్ క్షీణించి పోతున్నట్లుతోస్తుంది. శ్రీ జగజీవన్‌రామ్ అద్వితీయమయిన సామర్థ్యంకలవారు. ఆయన ఏ శాఖ మంత్రిగా ఉన్నా ఆశాఖ బాగా పనిచేసేదని అందరూ అంగీకరిస్తారు. కాని, ఆయన నిజాయతీకి పేరుపొందిన వ్యక్తి కారు. జీవితమంతా గడుసుగా పక్షాలు మారుస్తూ నెగ్గుకు వచ్చి చివరికి శ్రీమతి గాంధీతో తలపడి ఓడిపోయారు, హరిజనులలోనే ఆయన పలుకుబడి తగ్గిందనిపిస్తుంది. శ్రీ దేశాయి ఇప్పుడు రాజకీయ రంగం నుంచి నిష్క్రమిస్తున్నట్లే భావించాలి. శ్రీయుతులు సింగ్, రామ్‌లు ఇంకా చురుకుగా పనిచేస్తూనే ఉన్నారు. వీరిద్దరూ ఇప్పుడు కలవవచ్చునని కొన్ని వార్తలు సూచిస్తున్నాయి. శ్రీమతి గాంధీకి హరిజనులు, మహమ్మదీయులు, ఇతర అల్పసంఖ్యాకుల మద్దతు ఉంది. ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా ఆమెకి వీరి మద్దతు లభిస్తూనే ఉంది. శ్రీ సింగ్ హరిజనులకి దూరం అయినట్లు చెప్పబడుతూ ఉంటుంది. ఈ వ్యాఖ్య అంత న్యాయమయినది కాకపోవచ్చు. ఆయన శ్రీ రామ్‌తో చేతులు కలిపితే శ్రీమతి గాంధి బలానికి కొంత దెబ్బతగిలినా ఆశ్చర్యంలేదు. బలమయిన ప్రతిపక్షం లేదా ప్రతిపక్షాలు అవసరమే కాని అరవయి కాకపోయినా డెబ్బయి లోపలివారు ప్రతిపక్షాల నాయకులుగా ఉంటే మంచిది. అసలు వ్యక్తుల మీద అభిమానమే రాజకీయాలలో ప్రధానమయిన శక్తిగా ఉండటం భారతదేశం దురదృష్టాలలో ఒకటి.

అన్నిటిలోనూ అగ్రస్థానమే !

"ఇంగ్లాండులోలాగా బ్యూటిఫుల్ పెపార్డెస్‌లూ లవ్ మేకింగ్" ఉండదని గిరీశం వాపోతాడు. అలాగే భారతదేశంలో చాలా మందికే [బిటన్‌లోదంతా ప్రమాణాతి ప్రమాణం ఈ దేశంలో "పాలకవర్గం"గా వర్ణింపబడేదానికీ బ్రిటన్‌లో అటువంటి వర్గానికి [రంగులో తప్ప] ఎన్నో పోలికలు ఉన్నాయని ఇప్పటికే ఎందరో అన్నారు, అంటూనే ఉన్నారు. కొన్ని సంవత్సరాల కింద ఒక ప్రముఖ ఆంగ్ల పత్రిక సంపాదకుడు "అసలయిన ఇంగ్లీషువారు ఎక్కడయినా మిగిలిఉంటే వారు భారతీయులే" అన్నారు. ఇటువంటి అసలు ఇంగ్లీషు వారికి బ్రిటన్‌లో నల్ల లేదా అదృశ్య ధనం వివరాల ప్రచురణ ఆశ్చర్యం కలిగించవచ్చు. బ్రిటన్ యొక్క బోర్డ్ ఆఫ్ ఇన్‌లాండ్ రెవెన్యూ యొక్క అధ్యక్షుడు సర్ లారెన్స్ అయిరీ అందనాల ప్రకారం అక్కడ సాలుకి సుమారు రు. 7200 కోట్ల పన్నులు ఎగకొడ్తారుట. ఇంత పన్నుల మొత్తానికి సరిపడే ఆదాయం సుమారు రు. 27000 కోట్లు ఉంటుందిట! మొత్తం జాతీయాదాయంలో "కంటికి కనిపించని"ది 6 నుంచి 8 శాతం ఉండగలదని సర్ లారెన్స్ అయిరీ అంటున్నారు. ఇది చిన్న అంకె ఏమీ కాదని నిపుణుల అభిప్రాయం. ఈ పన్నులరాబడిలో ప్రభుత్వంవారు ప్రభుత్వ రంగంలో రావలసిన అతిముఖ్యమయిన మార్పులు తీసుకురాగలరుట. వ్యాపారులు, సరుకు దొంగరవాణా చేసేవారు, దొంగలు మొదలయిన వారు సరే - ఇంత ధనాదాయాన్ని మరుగుపరిచేవారు ఇంకా ఎవరయి ఉంటారు ? 1977లో తయారయిన ఒక అంచనా ప్రకారం బ్రిటన్‌లో 20 లక్షల మంది స్వయం ఉపాధితో జీవించేవారు మనిషికి సగటున సాలుకి రు. 20000 ఆదాయం దాచారుట. జీతాలు తీసుకునేవారు మోసం చెయ్యలేరన్న వాదాన్ని ఇన్‌కమ్ టాక్స్ వారు ఒప్పుకొనటంలేదు. 2 కోట్ల 30 లక్షల మంది జీతగాళ్లు కూడా ఇంత మొత్తం మీద ఆదాయం పన్నులు కట్టటం లేదుట. ఒకసారి సర్ లారెన్స్ అయిరీ తన ఇంటి కిటికీలని శుభ్రం చేసిన వ్యక్తికి రొక్కం ఇవ్వవలసివచ్చిందని అన్నారుట. అంటే, శుభ్రపరిచిన మనిషి ఈ రొక్కాన్ని తన ఆదాయంలో చూపించలేదని అర్థమా ? అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఎగవేత ఆదాయం జాతీయాదాయంలో 10 నుంచి 25 శాతం ఉంటుందని అక్కడి వారు అనుకుంటున్నారుట. కొత్త ప్రపంచం వారు పాత ప్రపంచం వారి కన్నా గడుసరులను కొనాలి.

నీటికోసం చిత్తూరుజిల్లా ప్రజలపాట్లు

1

వేసవి అడుగు పెట్టిందంటే చాలు. నీటి సమస్య జిల్లాలో ప్రతి అడుగులో కన్పిస్తుంది. ఈ సమస్య పట్టణ ప్రాంతాలలో, గ్రామ ప్రాంతాలలో అన్ని చోట్ల, బేధభావం లేకుండా బిందెడు నీటికోసం పైళ్లకొలది ప్రయాణించే స్త్రీలు, పురుషులు రాయలసీమలో ప్రత్యేకించిచిత్తూరు జిల్లా యందు చూడవచ్చు. ఈ జిల్లాలో ఈ త్రాగునీటి సమస్య ఇప్పుడే క్రొత్తగా ఏర్పడ్డది కాదు. జిల్లా ఏర్పడకముందు నుండే వున్నది. కారణం ఈ సమస్య పరిష్కారానికి అంటూ శాశ్వత పరిష్కార మార్గం ఏదియూ ఇంతవరకు నాయకులు ఏర్పాటు చేయకపోవడం వలనే. జిల్లాకు ఈ సమస్యకు ప్రతి సేవలో అనేక నిధులు కేటాయించి, అనేక పథకాలు అమలు జరుపుతుండగా కూడా ఇంకా ఈ పరిస్థితి ఇలా కొనసాగుతుంటే ఎక్కడ లోపం జరుగుతున్నదో సామాన్య నాపజానీకానికి అర్థం కావడం లేదు.

చిత్తూరు జిల్లాలో 20 సమితులు, 15 తాలూకాలు గలవు. ఈ నీటిసమస్య లేనిదంటూ సమితే లేదు. అధికారులు ఏదో చేస్తున్నారు. కన్నీటి తుడుపుగా రాష్ట్రం జిల్లాకు కొంత కేటాయించడం, ఆ కేటాయింపు అందేటప్పటికి వేసవి కాస్తా వెళ్ళడం, చేపట్టిన కార్యక్రమాలు సమస్య తీర్చడానికి ఏ మాత్రం ఉపయోగపడక పోవడం రివాజే.

1972 లో "ప్రాబ్లమ్ విలేజస్" జాబితా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుపై జిల్లా యంత్రాంగం తయారు చేసారు. ఆ తరువాత రెండవసారి మరొకసారి జాబితాను 1980 సంవత్సరంలో తయారు చేయగా రెండింటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

కాని రెండు జాబితాలలోకూడా చేర్చబడని మరికొన్ని "ప్రాబ్లమ్‌విలేజస్" ఉన్నట్లు గ్రహించినమీదట మూడవ జాబితా తయారీలో ఉన్నది. 1972—1980 జాబితా ప్రకారం నీటి కొరత ఉన్న రెవిన్యూ గ్రామాలు 431 కాగా వీటిలో వాలుగువేలకు పైన ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి సమితికి 10 నుండి 15 లక్షలు కేటాయిస్తే చిత్తూరు జిల్లాలో కొంతకు కొంత తీరగలదు. రెండు జాబితాల ప్రకారం నీటి సమస్యగల 431 రెవిన్యూ గ్రామాలలో 158 గ్రామాలలో 1794 గొట్టపు బావులు ఏర్పాటు చేసారు. మిగిలిన 273 గ్రామాలలో నీటి కొరత తీర్చే నిమిత్తం ఇంకా 1300 పైగా గొట్టపు బావులుఏర్పాటు చేయవల్సి వుంటుంది. ఒక్కసారిగా లక్ష రూపాయలు కేటాయిస్తే ఈ గొట్టపు బావుల నిర్మాణం ద్వారా కొంత సమస్య తీరగలదు

పలమనేరు సమితిలో మంచినీటి రక్షిత నీటిసరఫరా పథకం విఫలమైనందువల్ల ప్రజలు అనేక విధాల ఇబ్బందులకు గురియై కొన్ని కిలోమీటర్ల దూరంవరకు తిరిగి నీటిని తెచ్చుకుంటున్నారు. రక్షిత మంచినీటి సరఫరా పథకం రోజుకు 80 వేల గ్యాలన్ల నీరు సరఫరా చేయవల్సి వుండగా కేవలం 40 వేల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడుతున్నది. 25 వేల జనాభా కల్గిన ఈ సమితిలో 73 పల్లెకుళాయిలు, 38గొట్టపు బావులు, బిగించి వున్నప్పటికీ నీటి కొరత అలాగే వున్నది.

చిన్న గొట్టిగల్లు సమితి "వగళ్ళ" కుగ్రామం మజరా)
ఈ బోరింగుపై ఆధారపడి నీరు తెచ్చుకుంటున్న గ్రామస్థులు

పలమనేరు తాలూకాలో దాదాపు 400 చెరువులలో నీరు పూర్తిగా ఆరిపోయింది. 90 శాతం సేద్యపు బావులలో నీరు దాదాపు అడుగంటింది. పలమనేరు తాలూకాలో పంద గ్రామాలలో, పారుగున ఉన్న కుప్పం తాలూకాలో పంద గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొనివున్నది.

నీటి కొరత కారణంగా జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. అన్ని తాలూకాలో నీటికోసం సేద్య బావులపై ఆధారపడ్తున్నారు. అది వారు కనిరించి ఇచ్చే దయాదాక్షిణ్యాలపై కాని సేద్యపు బావులు కూడా అడుగిడడంతో పెక్కు బావుల నీటికై ఎదురుచూసే బిందెల సంఖ్య పెరుగుతున్నది. పలమనేరు తాలూకాలో 600 ఇరిగేషన్ చెరువుల క్రింద 15 వేల ఎకరాలలోని కొన్ని సేద్యపు బావుల క్రింద పదివేల ఎకరాలలో వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఈ తాలూకాలో చేసిన వెరుకు, రాగి, టమోటో, మిరప, లోటస్సు నీరులేకపూర్తిగా దెబ్బతిన్నాయి. బాల్మపల్లె, అక్కసపల్లె, రాయన పల్లె, దేవరడ్డి గ్రామాలలో కొన్ని వెలుగా గొట్టపు బావులుమరమ్మత్తులేక విశ్రాంతి తీసుకుంటున్నాయి. వెంగంవారిపల్లెలో, కుప్పం పల్లెలో గొట్టపు బావుల నిరుపయోగం కారణంగా పైళ్ళకొలది దూరం వెళ్ళి గ్రామస్థులు నీరు తెచ్చుకోవాల్సి వస్తున్నది. గంగుపురం, మోతుగులపల్లె, కోగూంట్లపల్లెలలో బావులు లేకుండటవలన మెరుగు గ్రామాలలోని సేద్యపు బావులపై ఆధారపడ్తున్నారు.

చిత్తూరుజిల్లాలో చంద్రగిరి సమితిలో నీటి యెద్దడి తీవ్రంగా వున్నది. ఇక్కడ నీటి పథకం ఉన్నా శూన్యమే. బావులలో నీరు లేదు. వేసిన గొట్టపు బావులకు రిపేర్లు లేదు. పది లక్షల రూపాయల మంచినీటి పథకం పూర్తి అయి కూడా ప్రజలకునీరు అందించలేని దుస్థితిలో వున్నది. ఇదే సమితిలోని మిట్టపాలెం, గొల్లపల్లి, బయోల్లె, ఆరేపల్లి, పుల్లయ్యగారిపల్లి, ఆగరాల, తొండవాడలలో నీటికొరత తీవ్రంగా వున్నది. ఈ సమితిలో 1980—82 కాలంలో 70 బోర్లు వేయగా అందులో విశ్రాంతి క్రింద "14" ఉన్నాయి. మిగిలిన వాటిలో కూడా నీటిమట్టం త్రగ్గేటట్లున్నది. అక్కడ 85 వేలమంది కల్గిన ఈ చంద్రగిరి ప్రాంతంలో 85 శాతం నీటి కొరత వాత పడ్తున్నారు. 77 గ్రామాలు ఉన్న ఈ బ్లాకులో 68 శాతం వ్యవసాయంపై ఆధారపడి బ్రతికేవారు. ఒక్కడదాదాపు 4వేల పంపుసెట్లు ఉన్నవి.

(ఇంకావుంది)

— కె. బాలకృష్ణారెడ్డి

నెల్లూరు జిల్లా - ఆధునిక కవిత్వోద్యమాలు

(విన్నటి పంచిక తరువాయి)

2

ఆధునిక కవిత్వం రాసిన అగ్రశ్రేణికి చెందినవెల్లూరుకవులో దువ్వూరి రామిరెడ్డి అగ్రశ్రేణికి చెందినవారు. వీరి లేఖినిలో ఆశయస్థైర్యత్వం వుంది. జాతీయభావమావుంది. స్వేచ్ఛా ప్రియత్వంవుంది. కృపీవలుడు, జలదాంగన వంటి ప్రసిద్ధ కావ్యాలు రాశారు. ఉమర్‌ఖయాం అనువాదమైన వీరి 'పానశాల' తెలుగుసాహితీ పిపాసులకు నిజంగా పాటశాల. రామిరెడ్డి గారికి పూర్వపద్ధతుల మీద అభిమానం మెండయినా, నవీన భావన తెలుగుజాతియందు చక్కగా మలచగల ప్రతిభాశాలి. ఈయన కర్షకకవి. పల్లెపట్టుల జనజీవిత చిత్రణ అతిమనోహరంగా చేయగల రసజ్ఞ కవి.

జన్మించింది నెల్లూరు జిల్లాలో కాకపోయినా, ఉద్యోగరీత్యా నెల్లూరు జిల్లాకు అంకితమైపోయిన వేదుల సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, నెల్లూరు మండలాన్నే కాక యావదాంధ్రవిధ్వత్సభను తన కవితా భావ పరిమళాలతో గుబాళింపజేశారు. ఇద్దరూ కవితా శిల్ప రహస్యం బాగా తెలిసినవారు. వేదుల హరి తీరని వేదనతోతియ్యని విరహాళ్ళంగారాన్ని పండిస్తే తెలుగు సాహిత్యద్వారానికి 'కీర్తితోరణాలు' కట్టారు. అవి సాహితీ ఉద్యమాలలో, కవులలో సన్నిహిత స్నేహసంబంధాలు గల హనుమదింద్రగంటి తన ఉద్యోగానంతర విరామ జీవితాన్నినెల్లూరు జిల్లా కావలిలో గడుపుతున్నారు. యస్సీ భుజంగరాయశర్మగారు విశేష ప్రతిభాసంపత్తిగల కవి. ఆధునిక కవిత్వం రాసిన అగ్రశ్రేణికి చెందినవెల్లూరుకవులో దువ్వూరి రామిరెడ్డి అగ్రశ్రేణికి చెందినవారు. వీరి లేఖినిలో ఆశయస్థైర్యత్వం వుంది. జాతీయభావమావుంది. స్వేచ్ఛా ప్రియత్వంవుంది. కృపీవలుడు, జలదాంగన వంటి ప్రసిద్ధ కావ్యాలు రాశారు. ఉమర్‌ఖయాం అనువాదమైన వీరి 'పానశాల' తెలుగుసాహితీ పిపాసులకు నిజంగా పాటశాల. రామిరెడ్డి గారికి పూర్వపద్ధతుల మీద అభిమానం మెండయినా, నవీన భావన తెలుగుజాతియందు చక్కగా మలచగల ప్రతిభాశాలి. ఈయన కర్షకకవి. పల్లెపట్టుల జనజీవిత చిత్రణ అతిమనోహరంగా చేయగల రసజ్ఞ కవి.

భావ కవిత్వం తెలుగులో కొన్నాళ్లకు పాతపడింది. దానిలో సామాజిక స్పృహ లేకపోవడం, ఎంతసేపూ విరహం, వేదన, వెన్నెల, కన్నీరు—వీటిని గూర్చే గానం చేయడం, ఇవి చాల మందికి నచ్చలేదు. మార్క్సిస్టు దృక్పథాన్ని అకళింప చేసుకొన్న కొంతమంది కవులు తెలుగుదేశంలో అభ్యుదయ కవిత్వోద్యమాన్ని ప్రారంభించారు. కార్మికకర్షకకల్యాణంతలపెట్టారు. సమాజంలోని అన్యాయాలను ప్రతిఘటించారు. సగటు మనిషి సమస్యలకి కవితాభిషేకం చేశారు. అభ్యుదయ కవిత్వం ఉద్యమంగా గొప్ప పూపునందుకొంది. ఆకాశపు దారులంట హడావిడిగావెళ్ళిపోయే కవితాజగన్నాథ రథగమనాన్ని భూమార్గం పట్టించారు. సాహితీలోకంలో భూకంపం పుట్టించారు. తుమ్మల వెంకట్రామయ్య, శ్రీ శ్రీ అవిసెట్టి ఆరుద్ర, రాంభట్ల, మల్లారెడ్డి, సోమసుందర్, రవిబాబారెడ్డి, గంగినేని మాత్రమే కాక, అభ్యుదయకవిత్వోద్యమమహాసాగరంలో ఎన్నో ఎన్నెన్నో కెరటాలు ఉవ్వెత్తుగా విజృంభించాయి.

నెల్లూరుజిల్లాకు చెందిన కె.వి. రమణారెడ్డిగారు ఉద్యమంలో సన్నిహిత సంబంధం ఉన్నకవి. అప్పటి ఒంగోలులో అ.ర.సం. ఏర్పడడానికి కూడా, ప్రధాన కారకులు వారు. 'అడివి' 'భువన ఘోష' వంటి తన కవితా సంపుటుల ద్వారా, మధురిక మైన ఆలోచనా దృక్పథం నిశితమైన పరిశీలనా దృష్టి తీవ్రమైన భావ వేగము గల కవిగా గుర్తింపు పొందారు. నిజమైన కవిత్వం అంటే ఏమిటో తెలిసి, రాసే కవిత్వపరంగా ఉన్నత శిఖరాలు అధిరోహించారు.

ఈ జిల్లాలో మరో కవి వారపరెడ్డి మార్క్సకవితలోను, ఇటు మాత్రా చందస్సులలోను చక్కని చిక్కని ఆధునిక కవితలు రాశారు. ఉండేటు మాలకొండారెడ్డి మొదట్లో సాహితీలోకానికి చక్కని ఆశ కలిగించినా కవితా రచనకు పుల్‌స్టాప్ పెట్టి నిరాశ కలిగించారు. ప్రధానంగా విమర్శకుడుగా, చందోశాస్త్రపండితుడుగా పేరు గాంచిన బండినాగరాజు 'నాగిన్నరాలు' పేరుతో ఆధునిక కవితలు ప్రచురించారు. శారదాకుమార్ 'సామ్యగానం' రాశారు. ఇప్పటి 'శ్రీహిత' సంపాదకులు గరిగల రాజేశ్వరి అభ్యుదయ రచయితల సంఘంలో మంచి కార్యకర్తగా పేరుపొందారు. ప్రధాన అ.ర.సం. సభల్లో బహుమతిపొందిన కుమారి సూర్యకళ కొన్ని చక్కని కవితలు రాశారు.

వస్తు ఐక్యం చూపలేక పోవడంవల్ల కొన్నాళ్లకు అభ్యుదయకవిత్వోద్యమం జనంలో క్రేజు పోగొట్టుకుంది. అంతేగాక అ.ర.సం. రెండుగా చీలింది. దాశరథి అవిసెట్టి, ఆరుద్ర, సోమసుందర్‌ల నాయకత్వంలో వో అ. ర. సం. వీరసంగా పని చేసింది. మల్లారెడ్డి, రాంభట్ల గార్ల సారథ్యంలో జిల్లా శాఖలను ఏర్పరచుకొని రెండో అ. ర. సం. కూడా యిక్కడ ఎక్కడా కనిపించడం లేదు.

అంతకుముందు వో అరడజను మంది యువకులు అసంతృప్తి మనసులో ఆణచుకోలేక, ప్రాపంచిక వాదనాలను చీల్చుకొని జనంలో కొత్తరకం యింజెక్షను చేయడానికి ధైర్యంగా కేకలు వేశారు. ఆత్మస్ఫూర్తితో జీవించడం ఆశయంగా గల ఆ ఉద్యమం దిగంబరకవిత. ఈ దిగంబరకవులు సమాజాన్ని కవులుగా శపించారు. కసితో తిట్టారు. అందుకు అశ్లీల పదప్రయోగాలకి కూడా వీళ్ళు వెనుదీయలేదు.

ఈ ఉద్యమంలో ఒకరైన 'మహాస్వప్న' అనేవారు జిల్లాకు చెందినవారు. ఇప్పుడు ఒంగోలు జిల్లా ఏర్పడడంతో ఒంగోలు జిల్లా వారైనారు. కొండ బద్దలుకొట్టి నట్టు నిజాన్ని నిజమైన కవితా రూపంలో తెస్తూన ప్రతిభావంతుడీయన. అగ్నిశిఖగా వెలిగి యిప్పుడు మంచు బడిగా మవుతూ వహించారు. దిగంబర కవిత్వోద్యమ ప్రభావం నెల్లూరు జిల్లా మీద పడలేదు.

ఈ దిగంబర కవిత్వోద్యమం పబ్లిసిటీ స్టంట్ అన్నారు కొందరు. దానిలోని అశ్లీలాన్ని స్లాంగ్‌ని ఆక్షేపించారు యింకా కొందరు. వంతలో అభ్యుదయ కవిత్వంలో ఉగ్ర మార్క్సిస్టు దృక్పథం గలవారూ దిగంబర కవుల్లో భావ తీవ్రతగలవారూ కలసి విప్లవ రచయితల సంఘాన్ని స్థాపించారు. అదే వి. సం. సాయుధ పోరాటమే నవసమాజానికి మార్గమని తేల్చినమార్గం. రష్యాకి గొప్పని నుండే ఎర్రజెండా ప్రజాస్వామ్యం వస్తుందని వీరు విశ్వసించారు. వీరు ఆశయశుద్ధితో ఈనాటికీ ముందడుగు వేస్తున్నారు.

[ఇంకా వుంది]

—నాగభైరవ కోటేశ్వరరావు

తేఖలు

అంధుల పిల్లలు

ఆర్యా! తల్లిదండ్రుల వుద్యోగ రీత్యా, ఆంధ్రేతరరాష్ట్రాల్లో నివసిస్తున్న ఆంధ్రులపిల్లలపరిస్థితి అధ్వాన్నంగా వున్నది కాలేజీస్థాయి విద్యకోసమై కాలేజీల్లో మైగ్రేషన్ సర్టిఫికేట్లతో దరఖాస్తులు పెట్టుకున్నప్పటి సదరు కాలేజీ ప్రిన్సిపాల్స్ దరఖాస్తులను స్వీకరించి డిగ్రీ మరియు యింటర్ కోర్సులలో అడ్మిషన్‌యివ్వడం జరుగుతుండేది. నేడు పశ్చిమబెంగాల్ రాష్ట్రం యొక్క కలకత్తా యూనివర్శిటీ సంబంధిత కాలేజీలలో అడ్మిషన్లు డిగ్రీకోర్సు కోసం తీసుకొని, తమవిద్య కొనసాగిస్తున్నా ఆంధ్రవిద్యార్థులకు, కలకత్తా యూనివర్శిటీ విద్యార్థులు జమచేసిన మైగ్రేషన్ సర్టిఫికేట్లను అతిఆశ్చర్యంగా 'స్క్రూటినైజ్ చేసి తెలుగువిద్యార్థులు అనగా ఆంధ్రప్రదేశ్ యొక్క బోర్డు (కాన్పిల్ నుండి ఇంటర్) మెట్రికి పాసయినవారి అడ్మిషన్‌లను క్యాన్సిల్ చేసేయమని ఉత్వర్వు పశ్చిమబెంగాలి ప్రభుత్వం ఆధ్వర్యంలో కలకత్తా యూనివర్శిటీ జారీచేసింది. దీనిమూలాన ఆంధ్రవిద్యార్థులపరిస్థితి ఆడకత్తెరలో చెక్కగామారింది అంతేకాదు 1981-82 రెండుసంవత్సరాల డిగ్రీకోర్సు విద్యార్థుల అడ్మిషన్లు కాన్సిల్ చేయమని ఆజ్ఞ జారీచేసి ది. దీనిమూలాన యిప్పటికీ ఒకసం॥ చదువుపూర్తిచేసుకున్న విద్యార్థులభవిష్యత్తు అయోమయమై శూన్య అంధకార గమ్యాన్ని సూచిస్తుంది.

యీ సందర్భంగా ప్రవాసాంధ్ర విద్యార్థులతరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి వి యీ విషయమై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుగారికో మాట్లాడి న్యాయాన్ని చేకూర్చే ప్రయత్నాన్నిచేయమని పత్రికాముఖముగా విన్నవించుకొనువారు

— గుండాన జోగారావు బ్లాక్ నెం ఎల్ 24/18/1, జైహింద్‌నగర్, ఖరగ్‌పూర్. (పశ్చిమబెంగాల్)

యాత్రానందం

ఆర్యా ఆంధ్రపత్రిక దినపత్రికలో "వీరాజీ"గారు రాస్తున్న "మరిచిపోలేని రెండు వారాలు. రష్యాయాత్రానందం" చాలా బావుంది. "టాల్‌స్టాయి"గురించి చాలా యింట్రస్టింగా రాస్తున్నారు.

—విజేంద్రనాథ్ ప్రసాద్. డి. ఎమ్. సివిల్ ఫసియర్. టి.జి.యరి బి.టి.ఏ అడ్రస్- 518801.

అభినందనలు

ఆర్యా! తారీఖు 19-9-82 ఆదివారము ఆంధ్రప్రదేశ్ నాలుగవముఖ్యమంత్రిగా శ్రీ విజయభాస్కర్ రెడ్డిగారు ప్రమాణస్వీకారం యు శుభసందర్భమున మా యొక్క అభినందనలు తెలియజేయుటకు మేము ఎంతో ఆనందిస్తున్నాము. కర్నూలు జిల్లాలద్దగిరి గ్రామనివాసిరాయలసీమకు చెందినవాడు ముఖ్యమంత్రి కావడము ఎంతైన హర్షించదగ్గవిషయము. ఎందుకంటే యిప్పుడు రాయలసీమ కరువుప్రాంతం కాబట్టి రాయలసీమను వెంటనే ఆదుకోగలరని ప్రజల ఆశ. ప్రజలఆశలను నిరాశచేయక వెంటనే తగుచర్యలు తీసుకోగలరని మరి మరి కోరుకొంటున్నాము.

—కె. ఈశ్వరయ్య 32 వ వీధి కర్నూలు- 1

సరికాదు

ఆర్యా, 11-9-82 ఆంధ్రప్రతికలో అజెళ్ళ లక్ష్మయ్యగారు వ్రాసిన "ఎన్. టి. ఆర్. అరుపులు" వ్యాసముయొక్క సారాంశము హీనంగావుంది. ఆయన తెలుగుగడ్డపైపుట్టి తెలుగుప్రజలనే కించపరిచి తెలుగువారిచరిత్రనే కరారు చేసే పనికి లాలములువాడటం చాలా హేయంగావుంది.

తెలుగువారు ఆవేశపరులు, ఆరంభశూరులు, అమాయకులు అని వర్ణించారు

ఇట్టి నిర్వచనములను బట్టిచూస్తే లక్ష్మయ్యగారు తెలుగుజాతిచరిత్ర, తెలుగువారిశూరత్వము, తెలుగువారి వివేకము, వారి అతుంటితనీతి ఏ మాత్రము తెలియదనిచెప్పాలి.

తెలుగువారుఆరంభశూరులు, అమాయకులు కానేకారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యమును గడగడలాడించినఅబ్బూరిసీతారామరాజు తెలుగు జాతివారు కాదా ? తెల్లవారితుపాకిగుండుకు తనగుండెనువిల్చిన అంధకేసరి టంగుటూరి తెలుగువారు కాదా ?

అమ్మముఖా బాసిజంకంటే ఎన్.టి. ఆర్. జాసిజం వెయ్యిరెట్లుమెరుగంటున్నారు.

అలూసూలు లేదు అచ్చుకునామం సోమసుందరం అన్నట్లు ప్రపంచంలో అగ్రరాజ్యముగా గుర్తించబడి అనేక అవార్డులనుపొంది రాజకీయ దురంధరులు అని పేరుపొందిన అమ్మను ఎన్ టి ఆర్ బాసిజంవెయ్యిరెట్లు మేలనటం సక్కకు నాగలోకానికి గంపోలిక కలిగియున్నది.

ఈవిధమైన వ్యాసాలు వ్రాయటం వలన పార్టీ పర్టిల్లుతుందనుకోవడం వట్టి భ్రమమాత్రమే.

కె రాజారావు. వణుకూరు విజయవాడ తాలూకా- 521156.

వ్యాయంచేకూర్చండి

ఆర్యా! సవనమాజములోని అడ్డదుగు పీడిత బలహీనవర్గపువారియొక్క కష్టాలను ప్రత్యేకశ్రద్ధతోను, సహృదయముతోను అర్థముచేసుకొని పరిహరించగలరు

మానాన్నగారైన మీసాల శింహాద్రి నాయుడు ప్రభుత్వ విత్తసమ్ములిర్డ్డంగిలో గుమస్తాగావనిచేస్తూ తే 21.1.77 న స్వర్గస్థులైనారు. మా కుటుంబము అరికి పరిస్థితులకు బానిసయినది ఆకాలాన్నిఅంటిన ధరలుగల ఈరోజుల్లో మా ప్రతుకు ఒక బాధగా తయారయింది. నాకు ఇదివరకు శ్రీకాకుళం జిల్లా పరిషత్‌లో ఇంటర్ వూకూడా జరిగింది. కానీ యిప్పటికీ ఏ ఉద్యోగ అవకాశముకూడా ప్రభుత్వంకల్పించలేదు. మాకుటుంబ దీనస్థితిని గమనించి ప్రభుత్వమువారు నాకు ఏకార్యాలయములోనయినా ఎంతచిన్న ఉద్యోగమునైనా యిచ్చి మా దీనపరిస్థితులను అర్థముచేసుకొని అంధకారమైన మాజీవితంలో జీవనజ్యోతిని వెలిగించాలని యిందుమూలంగా ప్రభుత్వం వారికి విన్నవించుకుంటున్నాను.

మీసాల విజయభాస్కర్, గరికిపాడు, (శ్రీకాకుళం)

యుద్ధకాండ

మామిడిపూల పద్మనాభస్వామి

20 వ సర్గ

తస్యత్రేత్రిషు లోకేషు
న పితాచం న రాక్షసం
త్రాతారం నానుపశ్యామి
న గంధర్వం న చాసురమ్ 26

రాముని కంటపడిననిన్ను కాపాడేవారు పితాచాలుగాని, రాక్షసులుగాని, గంధర్వులుగాని ఇంకా ఎవరైనా లేక అందరూ మొత్తముగానైనా ఈ మూడు లోకాలలో ఎక్కడాలేరు- ఉండిరు. నాకు తెలిసినంతవరకు.

అవధీస్త్వం జరావృద్ధం
గృధ్రరాజం జటాయుహం
కిం నుతేరామ సాన్నిధ్యే
సకాశే లక్ష్మణస్యవా
హృతాసీతా విశాలాక్షీ

యీ రాత్రంగృహ్య నిబుధ్యసే 27

ముసలియైన పక్షిరాజును జటాయువును చంపానని అనాదేమిచెయ్యలేని రామలక్ష్మణు లీనాదేమిచేస్తారని అనుకోకు. వయసుమళ్లిన పక్షినిచంపడం నీ పరాక్రమప్రభావమా ? సీతాపహరణం రామునిముందుగాని లక్ష్మణునిముందుగానీ చెయ్యలిగిడంచే నీ బలపరాక్రమాలు ఏమాటివో అనాదే లోకానికి తెలీసిఉండును. నీ భవిష్యత్తు తెలుసుకోకుండా ఉన్నావు.

మహాబలం మహాత్మానం
దుర్ధర్షమమరైరపి
న బుధ్యసే రఘుశ్రేష్ఠం
యస్తేప్రాణాన్ హరిష్యతి 28

దాపులేదని మిడిసిపడే వేల్పులుకూడా రామునిముందు కయ్యానికినిలవలేరు. శరీరశక్తికి ఆత్మశక్తికి పురుషావతారం రాముడు. నీప్రాణాలు ఆ రాముని బాణాగ్నికి ఎండుకట్టెలుఅయిపోయే సమయం సమీపించింది. రాముణ్ణమవ్వు అర్థంచేసుకోకుండా ఉన్నావు-

తత్రోబ్రవీ ద్వారిసుతో
వ్యంగదో హరిసత్తమః

అటూ యిటూ వినవచ్చినమాటలు విన్నాడు వాలికొడుకు అంగదుడు

అర్ధంతరంగా ఆగిపోయిన హైస్కూల్ భవనం

మిర్యాలగూడ, సెప్టెంబరు 22

గత రెండు దశాబ్దాలుగా విజయాలలో ఉంటూ రెండు సంవత్సరాల క్రితం ప్రాంతంలోనే తలాపటిమ్ము బాలికల ఉన్నత పాఠశాల భవనపునిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో విద్యార్థినులు ఉపాధ్యాయినులు ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ముగురా కోటీయాభల నిర్మాణ వ్యయం పనులు గురి అయిన కారణం భవననిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం ఈ పాఠశాల మరొక అద్దె పాఠశాలలో విద్య సిస్టమ్‌లో నడుస్తున్నదున ఈ విషయంలో తక్షణం జోక్యం కలిగించుకొని భవన నిర్మాణం పూర్తి చేయించాలని అక్కడి ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

(హి. స.)

దుర్గంధపూరితమైన పాలక వ్యవస్థకు కొత్త రక్తం ఎక్కించండి: ఎన్.టి.ఆర్.

హైదరాబాదు, సెప్టెంబరు 22:

జిల్లా పోయిన, దుర్గంధ పూరితమైన ప్రస్తుత పాలక వ్యవస్థకు కొత్త రక్తం ఎక్కించి పటిష్టం చేయటానికి యువశక్తి వస్త్రధ్వజం కావాలని "తెలుగు దేశం" అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు పిలుపునిచ్చారు.

"ఈనాడున్న దురదృష్టకర పరిస్థితిని మార్చి మంచి వ్యవస్థకు పునాది వేయాలంటే, నేటి దీనతను తొలగించి రేపటి వెలుగుదిన్నెల వట్టాలంటే, పనికట్టు వారి పలకాలని "తెలుగు దేశం" అనిర్పాటం నాటి మంచి యువశక్తి విని అహ్వానిస్తూనే ఉన్నాను. అనిపిలిక అలంకారమైన ప్రస్తుత పాలనా వ్యవస్థను ప్రక్షాళనం చేయటానికి యువశక్తే తనివిని గత ఆడుమాసాల కాలంలో పిలిచిపెంది" అని ఆయన అన్నారు.

"ఈనాడు ఆవేశపూరితులై, ఉత్సాహంగా ముందుకువస్తున్న యువకుడు ఈ బాధ్యత గురించి మరోసారి గుర్తు చేస్తున్నాను. విస్వార్థపూరిత సేవకు అద్దకంటిబుర్రై ముందుకు రావాలని కోరుతున్నాను. దేశాన్ని ఉద్ధరించటానికి పడుగు బిగించే వారిని, తెలుగు మాత రుణం తీర్చుకోవటం తమ కర్తవ్యధర్మం అనుకునే వారిని "తెలుగు దేశం"లోకి ఆహ్వానిస్తున్నాను. దీక్షతో, త్యాగనిరతితో పనిచేసే యువకుల సేవలను, శక్తి సామర్థ్యాలను "తెలుగు దేశం" గుర్తిస్తుందని తెలియజేస్తున్నాను" అని ఆయన వివరించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి "తెలుగుదేశం"అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. ఆర్ పార్టీ నాయకుడు శ్రీ వాడేంద్ల భాస్కరరావుపై చేసిన త్యాగాలను "తెలుగుదేశం" రంగారెడ్డి జిల్లా పనివ్యయక కర్తలు శ్రీ సి. హెచ్. రెడ్డి శ్రీ ఇ, అంజయ్యగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు.

(శ్రీ విజయభాస్కరరెడ్డి పత్రికలకు పంపిన విమర్శలకు దిగెకంటే అల్లి తల్లోలంగా ఉన్న తమకాంగ్రెస్ (ఐ)పి

శ్రీమతి భుట్టోకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి

ఇస్లామాబాద్ సెప్టెంబర్ 22

ఉరిపై నతి జి. ఎం. ఇస్రత్ ఉరిపై విచారం చేయించుకోడానికి విదేశాలకు వెళ్లడానికి అనుమతి ఇస్తామని పాకిస్తాన్ ప్రభుత్వం చెప్పింది.

అయితే విదేశాలలో ఉండిగా రాజకీయ కార్యకలాపాలు చేపట్టరాదని షరతు పెట్టబడింది. ప్రభుత్వానికి విశ్వసనీయమైన "కరాచీ" తెలిపిన ఈ విషయం తెలియచేసింది, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ వార్తపై వ్యాఖ్య చేయడానికి నిరాకరించారు. కాని త్వరలో నే ఈమేరకు ఒక ప్రకటన వెలువడగలదని అభిజ్ఞ వర్గాలన్నా అంటున్నారు.

శ్రీమతి భుట్టో ఊపిరితిత్తులకు సంబంధించిన కాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నట్లు తెలుస్తోంది. లండన్‌లో చికిత్స చేయించుకోవాలని అనుకుంటున్నారని కూడా తెలిసింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, సెప్టెంబరు 22:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం :	
మసూరి పాతవి	రు. 300.00
పొంబారు పాతవి	రు. 300.00
హంస పాతవి	రు. 255.00
హంస కొత్తవి	రు. 230.00
జొన్నలు తెల్లవి	రు. 216.00
ఎర్రవి	రు 150.00
మొక్క జొన్నలు	
తెల్లవి	రు. 140.00
రాగులు	రు. 115.00
సజ్జలు	రు. 120.00
పెసలు	రు. 280.00
శనగలు ఐస్వీ	రు. 290.00
కందులు	రు. 280.00
ఉలవలు	రు 340.00
మినుములు	రు. 585.00
మిర్చి మేలిరకం	రు. 940.00
పొడవు	రు. 775.00
వనపు కొమ్ములు	
పొడుగువి	రు. 350.00
పొట్టివి.	రు. 500.00
ఉల్లిపాయలు	రు. 120.00
ధనియాలు	రు. 525.00
చింతపండు	రు. 825.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 270.00
విజాగాపట్నం రకం	రు. 160.00

10 కిలోల కూరగాయల ధరలు:

హిస్సాంగంజ్—	
బంగాళాదుంపలు	రు. 14.00
ఉమాటోలు	రు. 10.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 7.00
పెద్దమండి	
ఉమాటోలు	రు. 8.00
బెండకాయలు	రు. 16.00
వంకాయలు	రు. 28.00
పచ్చిమిర్చి	రు. 8.00
మీరాలం మండి	
బంగాళాదుంపలు	రు. 14.00
ఉమాటోలు	రు. 10.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 15.00
వళ్ళమార్కెట్‌లో ధరలు :	
పచ్చఅరటిపళ్ళు డజ	రు. 28.00
మోసంబి 100	రు. 38.00
ఆపిరి 100	
రాయల్ డెలిషస్	రు. 130.00
రాయల్ సిమ్లా	రు. 110.00
గోల్డెన్ సిమ్లా	రు. 80.00
దాక్ కె.జి.అనాబ్‌షాహి	రు. 5.00

టెస్ట్ డ్రా

మద్రాసు, సెప్టెంబరు 22:

భారత్ శ్రీ లంక జట్ల మధ్య ఇక్కడి చెపాక్ మైదానంలో ప్రారంభమంగా జరిగిన ఆదివారపు క్రికెట్ టెస్ట్ మాచ్ డ్రాగా ముగిసింది.

భారత్ జట్టు ఆట ముగిసే లోగా అంటే 55 నిముషాలు. 20 ఓవర్లు మిగిలి వున్నప్పుడు 7 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేయగలిగారు.

స్కోరు— శ్రీ లంక 346. 394; భారత్- ఆట వికెట్లకు 566 పరుగులతో డిక్లేర్. 7వికెట్లకు 135 పరుగులు.

ఇందిరాగాంధీ, గ్రోమికో, పి. వి. చలోక్తులు

మాస్కో, సెప్టెంబరు 22 :

రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలిసి అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు.

బుధవారం ఉదయం క్రెమ్లిన్ భవనంలోని ప్రధాని ఐన చేస్తున్న అపార్టుమెంటుకు వెళ్లగా శ్రీమతి గాంధీ "దోబ్రీదెన్" (శుభదినం) అంటూ రష్యన్ భాషలో గ్రోమికోను అభినందించగా, గ్రోమికో "గుడ్ మార్నింగ్" అంటూ ఆంగ్లంలో బదులు చెప్పారు. ఒకరు రష్యన్‌లోను, మరొకరు ఆంగ్లంలోను మాట్లాడినందుకు తాకిట్టలా కానేవు పట్టుకున్నారు.

శ్రీ గ్రోమికో పెంట ఢిల్లీలోని పోలియట్ రాయబారి యూరీవొరోంటిసావ్‌కూడా ఉన్నారు. ఈ చర్చలు జరిగినప్పుడు విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రధాని ప్రధాన కార్యదర్శి డా. పి. సి. అలెగ్జాండర్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. రసగోత్రి, ఇక్కడి భారత రాయబారి శ్రీ వి. కె. ఆహుజా కూడా అక్కడ ఉన్నారు.

శ్రీమతి గాంధీ వచ్చినప్పటినుంచి మాస్కోలో వాతావరణం అంతా ఆహ్లాదకరంగా ఉందని శ్రీ గ్రోమికో అన్నారు. మద్యుబకప్పేసి చలి చలిగా ఉండాల్సిన వాతావరణం మూడురోజులుగా ఎండకాస్తుండటంతో విజయంగానే ఆహ్లాదకరంగా ఉంది.

శ్రీమతి గాంధీ ఐనలో శ్రీ గ్రోమికోకు విదేశ వ్యవహారాల మంత్రి మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆహ్వానం పలికారు. వాతావరణం బాగున్నదని ఉభయులూ అన్నారు. అదంతా తాపే ఏర్పాటు చేశామని శ్రీ గ్రోమికో చమత్కరించారు.

శ్రీమతి గాంధీ ఇక్కడ ఉన్నంత కాలం ఆలాగే ఉండేలు చూడండని శ్రీ రావు కోరారు. 24వ తేదీన తాము విదేశాలకు వెడుతున్నామని. ఆ తరువాత ఏమి జరిగినా అందుకు బాధ్యత వహించబోమని శ్రీ గ్రోమికో సత్యతో పహాదనమిచ్చారు. 24 నుంచి 26వ తేదీ వరకు శ్రీమతి గాంధీ తల్లిన్, కీవ్ నగరాలలో గడుపుతారు.

మాస్కోలో శ్రీమతి గాంధీ కార్యకలాపాలను రష్యా పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి. "ప్రావదా" పత్రిక శ్రీమతి గాంధీ బ్రెజ్నేవ్ సమిష్టి ప్రకటనపై వంతకం చేస్తున్నట్టు చూపే 6 కాలాల బొమ్మను మొదట పేజీలో ప్రచురించింది. వీటితోపాటు క్రెమ్లిన్ పర్వతం కాకి కోర్ట్స్ హాలులో విన్న తమకు జరిగిన సన్మానంలో ప్రధానిచేసిన ప్రసంగం కూడా అదేపేజీలో సవివరంగా ప్రచురించింది. ఇతర పత్రికలు టి.వి కార్యక్రమాలలో కూడా వీటికి అత్యంత ప్రాధాన్యం లభించింది.

శాంతి స్థాపనకు కృషి - రష్యాకు శ్రీమతి గాంధీ విజ్ఞప్తి

మాస్కో, సెప్టెంబరు 22

భారత్, రష్యాదేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెల్పారు. ఆమె ప్రసంగాన్ని పోలియట్ టి. వి. వేడు కిరాన్ధ చేసింది.

తూర్పు, పడమర, ఉత్తరపు, దక్షిణ దేశాలుగా విభజించబడిన్న ప్రపంచంలో ఏకాభిప్రాయం ఉండేట్లు చూడాలని భారత్ కోరుకుంటున్నదని శ్రీమతి గాంధి తెల్పారు.

ప్రపంచంలో శాంతిస్థాపనకు కృషి చేయాలని భారత్, రష్యాలు పిలుపునిచ్చాయని ఆమె తెల్పారు.

ఆమె సందేశంలో ఇంకా ఇలా ఉన్నది:

"నేను రష్యాను మొదట 29 వసంత వత్సరాల క్రితం సందర్శించాను. నా చిన్న తనంనుండి నేను అక్టోబరు విప్లవం గురించి, ఇ ద ఉ నిర్మింపబడుతున్న నవ సమాజం గురించి వింటూ, చదువుతూ వచ్చాను. ఈ ఏ డా ది మీడు పోలియట్ పోషణిస్తు రిపబ్లిక్ 60 వ వార్షికోత్సవాలను జరుపుకుంటున్నారు. అక్టోబరు విప్లవం నాటినుండి మీప్రజల జీవితాలలో వచ్చిన మార్పు, మీరు సాధించిన సాంకేతిక ప్రగతి, శక్తి వంతదేశ ప్రసంగయొక్క మన్నలను అర్థకంటిబుర్రై ముందుకు రావాలని కోరుతున్నాను. దేశాన్ని ఉద్ధరించటానికి పడుగు బిగించే వారిని, తెలుగు మాత రుణం తీర్చుకోవటం తమ కర్తవ్యధర్మం అనుకునే వారిని "తెలుగు దేశం"లోకి ఆహ్వానిస్తున్నాను. దీక్షతో, త్యాగనిరతితో పనిచేసే యువకుల సేవలను, శక్తి సామర్థ్యాలను "తెలుగు దేశం" గుర్తిస్తుందని తెలియజేస్తున్నాను" అని ఆయన వివరించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి "తెలుగుదేశం"అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. ఆర్ పార్టీ నాయకుడు శ్రీ వాడేంద్ల భాస్కరరావుపై చేసిన త్యాగాలను "తెలుగుదేశం" రంగారెడ్డి జిల్లా పనివ్యయక కర్తలు శ్రీ సి. హెచ్. రెడ్డి శ్రీ ఇ, అంజయ్యగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు.

(శ్రీ విజయభాస్కరరెడ్డి పత్రికలకు పంపిన విమర్శలకు దిగెకంటే అల్లి తల్లోలంగా ఉన్న తమకాంగ్రెస్ (ఐ)పి

రాజకీయ రంగ పునః ప్రవేశం: జలగం ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22

రానున్న శాసన సభ ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రముఖ పాత్ర వహించగలరనీ, శ్రీ హెచ్. ఎస్. బహుగుణ నాయకత్వంలోని ప్రజాస్వామ్య సోషలిస్టు కాంగ్రెసుకు ఆయన పారద్యం వహించగలరనీ వెలువడిన వార్తలను శ్రీ జలగం వెంగళరావు నేడు ఖండించారు. ఈ వార్త పూర్తిగా అసత్యమనీ, నిరాధారమనీ అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ విషయమై గుంటూరు మంచి పత్రిన వార్తను గురించి శ్రీ వెంగళరావును ప్రశ్నించగా, ఆ వార్తలో ఎంతమాత్రం సత్యం లేదనీ, దానికి ఆధారం కూడా లేదనీ చెప్పారు.

రష్యా వ్యోమగాములతో కలిసి అంతరిక్షయానం చేయడానికి ఎంపికైన భారత వైమానికులు మిగ్ కమాండర్ మల్హోత్ర, స్క్వాడ్రన్ లీడర్ రాకేష్‌శర్మ. భారత విమాన బలంలో టెస్ట్ పైలెట్లుగావున్న ఈ ఇద్దరిలో ఒకర్ని చివరికి అంతరిక్షయానానికి ఎంపిక చేస్తారు.

శాశ్వతంగా కరువు నివారణ: రాయలసీమకు ముఖ్యమంత్రి హామీ

కడప, సెప్టెంబరు 22 :

రాయలసీమ 400 సంవత్సరాలుగా ఏనాటికాయేమి కరువుతో బాధ పడుతుంటే, దానికి ఏదో తాత్కాలిక ఉపశమనం కలిగించడం జరుగుతూ వచ్చిందని, తాము దానికి శాశ్వతంగా పరిష్కరించాలన్న పట్టుదలతో ఉన్నామని ముఖ్య మంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి అన్నారు.

శ్రీ రెడ్డి జిల్లా పరిషత్ హాలులో జరిగిన అధికార, అనధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ సమస్య పరిష్కారానికి సూచనలు చేయమని ఆయన కోరారు. ఇందుకు ఎంతైనా ఖర్చుచేయడానికి తాము సిద్ధమేనని అన్నారు.

అక్టోబరు నెలాఖరులోగా జిల్లాలోని 90 లక్షల ఖర్చుచేసి మంచినీటి సౌకర్యం కల్పించమని కలక్టరును కోరామని. ఈ విషయంలో సాధించిన అభివృద్ధి వారం వారం తమకు తెలియచేయమని ఆదేశించామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దుర్భిక్ష ప్రాంతాలలో పశువులకు తగినంతగా ఎరువు సరఫరాచేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పనులులేని కార్మికులకు పనులుకల్పిస్తామనిఅన్నారు.

ఇప్పటికీ తాత్కాలిక చర్యలనీ, శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడానికి నీలయినచోట్ల చెక్ డా ము లు నిర్మించి, చెరువులకు నీరు బాగా అందేట్లు చేస్తామన్నారు.

సమితుల అధ్యక్షులనుద్దేశించి ప్రసంగిస్తూ వి. డి. ఓ. లు అవినీతిపరులయి పోయారని వంచాయతీరాజ్ శాఖకు కొత్తవారిని నియమించడం తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రి అన్నారు.

ప్రాంతీయాభివృద్ధి మండలులు "నామ్‌కేవాస్తే" ఉన్నాయే గాక. అవి సరిగా పనిచేయడంలేదని ప్రజలకు తగినవిధంగా అని సేవచేయడం లేదని, ప్రాంతీయ తత్వాన్ని మాత్రం ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు. తాము చెప్పినంతా చేసి చూపిస్తామని అన్నారు.

ప్రాంతంలో జిల్లాపరిషత్ అధ్యక్షురాలు డా॥ కుతూహలమ్మ ముఖ్యమంత్రికి మంత్రులు శ్రీ దాస్, శ్రీ చంద్రబాబునాయుడు, సభాపతి శ్రీ ఈశ్వరరెడ్డి గ్రామీణాభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ వైపులాలేగ్ కు స్వాగతం పలికారు.

జిల్లా కలక్టరు శ్రీ సోయర్ కరువు పరిస్థితిని వివరించారు. దుర్భిక్షమని కలిగిన నష్టం రు 120 కోట్ల దాకా ఉంటుందని కరువు పనులను కనీసం రు 25 కోట్లయినా కావాలని ఆయన కోరారు.

తక్‌పాలపల్లి, పుంగనూరు, బంగారుపాలెం, పుత్తూరు, పిట్టూరు సమితుల అధ్యక్షులు శ్రీయుతులు మధుకర్ రెడ్డి, ఓబులరెడ్డి, శాకారెడ్డి, రక్తవత్సలనాయుడు, రామచంద్రారెడ్డి, కానన పద్మావతి శ్రీ కె. జి. సిద్ధయ్య, శ్రీ డి. రామిరెడ్డి. (ఎం. ఎల్. ఏ.), శ్రీ వెంకటేశ్వర బాదలి(ఎం.ఎల్.ఏ.) ముఖ్యమంత్రికి జిల్లాలోని కరువు పరిస్థితి గురించి వివరించారు.

ప్రజాసేవలో పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాధాన్యం తమకు తెలుసు వని, దానిని బలపరుస్తామని చిత్తూరు సమితి కార్యాలయంవద్ద మాటాడుతూ ముఖ్యమంత్రి అన్నారు. చిత్తూరుసమితి అధ్యక్షుడు శ్రీ గంగనాయుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిపత్రం సమర్పించారు. తమ సమితి ప్రాంతంలో కరువుపనులకు విడులుమంజూరుచేయాలని అందులో కోరారు. జి. డి. ఓ శ్రీ కె. సిద్ధారెడ్డి ప్రారంభంలో స్వాగతం చెప్పారు.

పత్రికలు అపోహలు సృష్టించకుండా ఒక చట్టం అవసరం: రోశయ్య వివరణ

నల్గొండ, సెప్టెంబరు 22

పత్రికలకు స్వేచ్ఛ ఉండాలికాని జరగని సంఘటనలను జరిగినట్లు చిత్రించి వ్రాయడాన్ని లేదిపోని అపోహలు సృష్టించి వ్రాయడాన్ని ఎక్కువ చన్న తరహా పత్రికలు చేస్తున్నాయనీ అలా చేయకుండా ఉండడానికియినా ఒక చట్టం అవసరమనీ హోంమంత్రి శ్రీ కె. రోశయ్య అభిప్రాయపడ్డారు. బీహార్ జిల్లాపై అభిప్రాయం అడుగగా శ్రీ రోశయ్య యాదగిరిగుట్టలో విలేకరులతో గతరాత్రి పైవిధంగా అన్నారు.

చేసిన తాగునీటి అవసరాలు తీరగలగే స్థోమతు ఉన్నప్పుడే తాగునీటి పనులు చేయాలి; అప్పుడు ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకంపెంచుతుందని శ్రీ రోశయ్య అన్నారు. పోలీసువ్యవస్థను గురించి అడిగిన ప్రశ్నలకు అడుగుచెబుతూ పదవిచేపట్టి ఒక్కరోజుకూడా కాలేదనీ ఏ విషయమూ తెలియకుండా చెప్పడం తప్పవనీ, కొద్ది రోజులలో ఈ శాఖ వ్యవహారాలు పరిశీలించి, తర్వాత ఒక అవగాహనకువచ్చాక, ఏ విధినిగా చెప్పగలనని చెప్పారు.

తొలుత శ్రీ రోశయ్య యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామికి పూజలు చేశారు. దేవస్థానకమిటీ మంత్రి వి నూతన వస్త్రాలతో సన్మానించింది. మంత్రి వెంట పాడిపరిశ్రమాభివృద్ధి సహకార అధ్యక్షుడు శ్రీ వి. పుల్లారెడ్డి నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పల్లా రెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ మువ్వనసేని శేషగిరిరావు పాల్గొన్నారు. భువనగిరి, ఆలేరు సమితుల అధ్యక్షులు శ్రీ మాధవరెడ్డి శ్రీ నరసింహారెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. ఎస్. పి. శ్రీ గురుస్వామి. డి.ఎస్.పి. శ్రీ వాసుదేవరెడ్డి పర్యవేక్షణలో గట్టి బందోబస్తు చేశారు. (కం)

హోంమంత్రి రోశయ్య పత్రికల కార్యాలయాల సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 22:

రాష్ట్ర హోం మంత్రి శ్రీ కె. రోశయ్య బుధవారం ఉదయం ఆంధ్రపత్రికి కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ సిబ్బందితో కొద్దిసేపు ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు.

శ్రీ రోశయ్య మంగళవారం, బుధవారం జంటనగరాలలోని వార్తాపత్రికల కార్యాలయాలు సందర్శించి, సంపాదకులను కలుసుకున్నారు.

హోం మంత్రిగా ఆయన కొంత కాలం ప్రైవేట్ ఇంట్లోనే మకాం చేస్తారు. ఆ తర్వాత వచ్చే డిసెంబర్‌కు నిర్మాణం పూర్తయే తమ స్వంత ఇంటికి మారుతారు.

కర్నూలులో కరువు పరిస్థితి: 24 న ముఖ్యమంత్రి సమీక్ష

కర్నూలు, సెప్టెంబరు 22:

ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి కర్నూలులో కరువు పరిస్థితిని 24 న తేదీన పరిశీలిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం జిల్లాలోని అధికారులతోనూ అనధికారులతోనూ చర్చలు జరుపుతారు. ఆ తరువాత జిల్లా పరిషత్ కార్యాలయంలో కరువు పనులను సమీక్షిస్తారు.

ముఖ్యమంత్రిగా ఎన్నికైన అనంతరం వీరంత జిల్లా పనున్న శ్రీ విజయభాస్కరరెడ్డిని పట్టణంలోని ఆహ్వానిస్తూ పెద్ద పెద్ద స్వాగత తోరణాలు నిర్మించారు. భారీ ఎత్తున స్వాగత సన్నాహాలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర కార్యనిర్వహక మంత్రులు శ్రీయుతులు డి. ముత్యాలస్వామి వై రాజశేఖరరెడ్డి, చంద్రబాబునాయుడు అశోక్ వీరన్న, పేమన్న పి. దాసు ప్రభృతులు, శ్రీ వైపులాలేగ్ కానూరు, జిల్లా కలెక్టర్ శ్రీ టి. మూర్తిరత్నం, ఆర్డీవో టి. వి. సుబ్బారావు కానన మండలి సభ్యులు శ్రీ రమణారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇ. ఉమాపతి దాసి ప్రభృతులు పాల్గొంటారు.

ముఖ్యమంత్రి రాత్రి 8 గంటలకు కర్నూలు నుంచి మహబూబ్‌నగర్ వెళతారు.

ఆళ్ళగడ్డ కోవెలకుంట్ల రహదారి దుస్థితి

ఆళ్ళగడ్డ, సెప్టెంబర్ 22

ఆళ్ళగడ్డ మండల కోవెలకుంట్ల పెద్ద తాండ్రపాడు రహదారి 26 కిలోమీటర్లు యీ రహదారి వెంట ప్రతిరోజు ఆళ్లగడ్డ ఆర్. టి. సి. డిపో నుంచి సుమారు 24 బస్సులు పైగా బస్ సర్వీసులుండి. ఆళ్లగడ్డ, అవుకు పురం, తాటివర్తి, గుత్తి బనగానపల్లి ఉంగుటూరు, కొత్తపల్లి, బొకు, కోవెలకుంట్ల, జుమ్మలమడుగు వాస్తవం మొదలగు పల్లెలకు బస్సులు వెళ్ళుచున్నవి యీ రహదారి ప్రస్తుతం అధ్వానంగా ఉంది.

రోడు గుంటలుపడి బస్సులు వస్తుంటే డ్రైవర్లకు ఎంతో కష్టతరంగా ఉంది. గర్భవతులు బస్సులలో ఎక్కి వలయువన్న భయపడుతూ ఎండల్లో దొర్లిపోడుమంటి ఆళ్ళగడ్డలో దొర్లిపోడుమంటి ఆళ్ళగడ్డ కొందరు జట్కాలలో వస్తున్నారు.

యీ రహదారి దుస్థితి కారణం రహదారి భవనములాఖా ఆళ్ళగడ్డ మే అని తెలియుచున్నది.

ఆళ్ళగడ్డ తాలూకా గ్రామోద్యోగ సంఘ వార్షికోత్సవ సమావేశం సోమవారం జరిగింది. రామచంద్రారెడ్డి అధ్యక్షతలో అమ్మవారిశాల వద్దనే జరిగింది.

సంఘ కార్యదర్శి శ్రీ వి. రామారావు ఆదాయం సమర్పించారు. సంఘ అధ్యక్షులు శ్రీ వి. దొరస్వామి పరిశీలకులు తహశీల్దారు శ్రీ వై. చంద్రారెడ్డి ఉపన్యసించారు. ఉపాధ్యక్షులు శ్రీ కెట్టివరలంపాడు వందన సమర్పణ గావించారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

కృష్ణావతారం - సుదర్శన్ 70, తిరుమల, విమల్, రాధిక, మీరా, కోణార్క్,
విశ్వరూపం - జగత్
జగన్మోహిని - దిలాక్ష
జగ్గు - తారకరామా చిత్రాణి.
సత్యం, శ్రీదేవి, మీరా, శ్రీరమణ
ఇంటో రామయ్య
వీధిలో కృష్ణయ్య - అపూర్వ
ప్రతిహారం - నోబుల్, శోభన
వేటగాడు - సాగర్
పరకట్టలు - రాజేశ్వర్
దేవత — బసంత్, అంజలి,
బాలగుస్తంబాలాట — కేసమహరి,
కియ్యాల అమ్మాయి
కలవారి అమ్మాయి — దేవి 70.
వగలబట్టిన సింహం - సంధ్య 70
ప్యారదైజ్
జగన్నాథ రథచక్రాలు-వెంకటేశ్ 70,
గోల్కొండ అబ్బులు - సంగం.
బయ్యారి భామలు వగలమారి రకాలు - దీపక్.
కృష్ణమంచరం - శాంతి.
బొబ్బిలిపులి - సుదర్శన్ 35, అలంకార్,
తులసి — సంధ్య—35
బంగారు భూమి — శ్రీ లక్ష్మీటాకీస్

హిందీ:

నవక్ హరామ్ - నవరంగ్
కీచక్ — మనోహర్
హిరాఫేరీ — యశోధరా
మధుమతి — మినీ వాలెస్
ధాన్ ఎస్ — సత్య
దోస్తాన్ — కమలి
మెహరాబాని — పద్మావతి, జయశ్రీ.
ఆషా, ఆనంది, న్యూ టైప్ షామ్
అవారా కౌన్ — రామకృష్ణ-35
మీరా దీక్షిత్, సురభి, రాజా దీక్షిత్
గుడ్ బాయ్ — లత
బాగీన్ — కల్పన
దస్ నంబర్ — లక్ష్మి
దరస్ — లతోక్
దాన్ — అంబ,
మై ఇంతకాం బాంగ — సుధాష్
శేరీపతం — జయా.

అదర్ పేమన్ బార్ — ప్రభాష్
రాజ్‌కుమార్ — మధా-35
ఐపీటీ — గోకుల్
దురిహాన్ వహీ జో
పియా మెన్ బాయి పాటా
భగవర్ — పరమేశ్వరి, మంజు, అలక్ష్మి.
బారాకోట్రా — ప్రభాత్ 35 ట్రిండాల్,
మస్ నజన్ - రాయరి,
గజబీ — రామకృష్ణ 70, ప్రశాంత్, మధా దీలక్ష్మి
వర్ అవుర్ కానూన్ - చిత్రాంతి,
ప్రేమ్‌రోగ — దిలీప్ చాద్
బుధ్-దార్- పరిహాన్ 70, నటరాజ్,
నవక్ హలాలి — మహేశ్వరి,
దేశ్ ప్రేమి — వెంకటరమణ.

ఇంగ్లీషు:

మెటీ హిమాలయన్ మాన్ 3 లిబర్టీ
ది లాంగ్ డిటర్స్ - టోలీ
ఎక్కడుంటున్నారు - అమరావతి
ఎవరు మెన్ ది డ్రాగన్స్ ఫ్లాటెన్ - పద్మ
పపెన్ పెప్పో పపెన్ - షహీన్
ఫ 36"పి ఫా ఎంబర్ అప్ షాంబిల్ - సంగీత్-70
వర్ యువర్ బస్‌వోస్లీ - ప్రభాత్ 70
లాంగ్ లివ్ యువర్ డెత్ - సంతోష్ 70
కుంగ్ ఫు అపీ 7 సైప్స్ - శ్రీనివాస 35
"టింటోరేరా" - కిషోర్
బాట్ పవ్ డార్లింగ్ - స్టైరింగ్ 35

మలయాళం

కాముకన్ - కెట్‌హుస్

ఉదయం సినిమాలు

తెలుగు:

కృష్ణావతారం - నటరాజ్,
మరో ప్రేమకథ - పద్మావతి
దేవి కావరం - శ్రీలక్ష్మి టాకీస్
చెలాకి చెలెమ్మ - సుధా 35
కోడెకన్న మొగుడు - అంబ 70
అత్మీయులు - సత్యం 70

అనార్కలి - గోకు
సుగాడు - బసం
రైతే రాజు - సం
విరిసినవలపు - శ్రీనివాస
పమ్మకద్రోహులు - చిత్రా
స్వయంవరం - చిత్రా
పరకట్టలు - సంధ్య-35, ల
మల్లెపూవు - సుదర్శన్-35
వగలాడిసా — దేవి-
జెవంతోషి మాత — శల్య
తమ
పరమానందయ్యశిష్యులకథ— సుధా
ప్రేమనక్షత్రం - సుధా దీలీ
పురందరదాసు - వెంకటేశ్
లాయర్ విశ్వనాథ్ — అంజ
ఈ చరిత్ర ఏ పిరాతో - ప్యారడై
శుభలేఖ - అలంకా
జాగరణం - దీప
గోల్కొండ అబ్బులు — అమరా
శిక్షకా సాయిబాబా — సంధ్య 7
రాజేశ్వరి
కితానాయకుని కథ - శేషమహ

హిందీ:

నన్ గ్రామ్ - నవరంగ్
వహీ రాత్
వహీ ఆతాక్ - మినీపాలెస్
జవాన్ — జయప్రద
మస్ నజన్ - సంగీత్
నదియా కినారే — ప్రభాత్ 70
ఆవారాకీ కౌన్ — మంజు
పాయ్యా — హరిహర
ఇంతిహాన్ — ప్రభాత్ 35
షోర్ — ఆనంద్
హిందూ మోతి — మీరాదీలక్ష్మి
గుంగుగాడి ఆవాజ్ — పరమేశ్వరి35
బద్రీనాథ్ ధామ్ — దిలీప్
నవతర్ తిసమి - రాయల్.
హం పాంచ్ - మహేశ్వరి 70.
హం తేరే ఆషిఖ్ హై — పద్మ 35
ఏక్ బార్ ఏర్ — షహీన్.
బజార్ - సంతోష్
ప్రేమ్‌రోగ — ప్రశాంత్
గురు సుబేనూన్
బేలా ఎహెల్వాన్ - రాజదీలక్ష్మి

ఇంగ్లీషు:

ప్రెగ్నెన్సీ అండ్ చైల్డ్ బర్త్ - మనోహర్
జస్టిస్ లవ్ — కిషోర్ (11-45)

మరాటీ:

గుడగులియా ఇ వెంకటరమణ

సినీమా కబుర్లు

"శుభలేఖ" శతదినోత్సవ సభలో చిత్ర నిర్మాత వి. వి. శాస్త్రి, దర్శకుడు విశ్వనాథ్‌లకు మెమెంటోలను కమలహాసన్ బహూకరించారు.

'శుభ లేఖ' శతదినోత్సవ వేడుకలు

రాజధానిలో వంద్య—35 ఎం. ఎం. థియేటర్‌లో "శుభలేఖ" చిత్రం శత దినోత్సవ వేడుకలు ఇటీవలే జరిగాయి. వ్యాయామూర్తి శ్రీ కె. పున్నయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. శాస్త్రి రావు కార్యక్రమాలకు వరుసగా వివరిస్తూ అహ్వానితులను పరిచయం చేశారు. పిదప కమలహాసన్ మెమెంటోలను అందజేశారు. వక్తలు ప్రసంగిస్తూ చిత్రమాలు సామాన్యులకు మేధావులకు కూడా ఆకర్షణీయమయిన సాధనం అన్నారు. పిదప చిరంజీవి మాట్లాడుతూ చిత్రం విజయానికి గొప్పతనానికి కారకులు దర్శకులే అన్నారు.

విశ్వనాథ్ అత్యంత ప్రతిభాశాలియని సత్యనారాయణ వర్ణించారు. ఈరోజుల్లో సీలు లేకపోయినా, శుభలేఖ చిత్రం ద్వారా అయినా ఒక సీటు సంపాదించుకోవడం ఆనందంగా వుందని చెప్పారు. పేర్వారం సుందరరామమూర్తి మాట్లాడుతూ తమను "నిరిపిరిమువ్వ" ద్వారా నిలుపుకు పరిచయం చేసినవారు విశ్వనాథ్ అన్నారు. గొల్లపూడి మారుతి రావు మాట్లాడుతూ విశ్వనాథ్‌ను దక్షిణాది శాంతారాంగా వర్ణించారు. అల్లు రామలింగయ్య తమకు శంకరాభరణం ద్వారా దక్షిణాదిరాష్ట్రాలన్నిటా మంచి పేరు లభించిందన్నారు.

విశ్వనాథ్ మాట్లాడుతూ తమకు కొనసాగించేనని, తొలిరోజు ఏదయినా అన్నా, ఆ పిదప బాగుపడుతుందని చెప్పారు. ఈ లక్షణాన్ "శంకరశాస్త్రి" పాత్రలో కనిపిస్తాయన్నారు. నిర్మాతలు తమకు పూర్తి స్వేచ్ఛ నిస్తున్నందుకు కృతజ్ఞత తెలిపారు. గంగాధరరావు మెమెంటో గహితలు వేళ్లు చదివారు. ప్రకాశ్ ప్రసేషన్స్ వారి ఈచిత్రానికి నిర్మాతలు అయిన అరవింద్, వి. వి. శాస్త్రి, సమర్పణ అల్లు రామలింగయ్య.

త్రిశూలం

సారథి స్టూడియోస్‌లో ఆంధ్రప్రదేశ్ సినీ కల్చరల్ అకాడమీవారు ఏర్పాటు చేసిన గొప్పికి (శ్రీ సమర సింహారెడ్డి అధ్యక్షత వహించారు. దర్శకులు రాఘవేంద్రరావు పటి శ్రీదేవి, నటుడు శివచంద్రరాజు, రచయిత్రి ఆనందరామం హాజరయారు. శ్రీ కె. వి. భాస్కర్ రావు ఇలాంటి సమావేశాల ద్వారా అవగాహన పెంపొందించవచ్చునన్నారు. శ్రీ ఎ. రవీంద్రరావుప్రాగతం పలికారు.

యువచిత్ర వారి "త్రిశూలం" చిత్ర నిర్మాణం ముగిసిన సందర్భంగా గోష్ఠి జరిగింది. సారథీలో ఇటీవల నాలుగురోజులు షూటింగు జరిగింది. రాజమండ్రి సమీపంలో పూడిపల్లివద్ద బోట్‌డోర్ చిత్రీకరణ జరిగింది.

చిత్రంలో ఇంకా జయసుధ, రాధిక మున్నగువారు నటించారు. వి. ఆనంద రామం రచించిన జాగృతి నవల ఈ చిత్రానికి ఆధారం. నిర్మాత కె. మురారి.

చలనచిత్ర స్క్రిప్ట్ అవార్డుల పోటీ

మూడవ చలన చిత్ర స్క్రిప్ట్ అవార్డుల పోటీకి జాతీయ దేశీయ చిత్రాభివృద్ధి సంస్థ దరఖాస్తులు కోరింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రు. 10 వేలు. ద్వితీయ బహుమతిగా 5 వేలు. తృతీయ బహుమతిగా రు. వేలు నగదుగా ఇస్తారు. అంతేగాక ట్రాఫీలను కూడా బహూకరిస్తారు. మెరిట్ సర్టిఫికేట్లు కూడా ఇస్తారు. మంచి స్క్రిప్ట్లే రచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ బహుమతులను ప్రవేశపెట్టారు. రచనలు ఇంగ్లీషులో వుండాలి. వీటిని పంపుకునేందుకు డిసెంబరు 31, ఆఖరు తేదీ.

స్వల్పనిడివి చిత్రాలు:

జాతీయ దేశీయ చిత్ర అభివృద్ధిసంస్థ స్వల్ప నిడివి చిత్రాల నిర్మాణానికి ధన సహాయం అందజేస్తుంది. 60 ని. ప్రదర్శించడానికి వీలయ్యే చిత్రాలకు ఈ సహాయం అందజేస్తారు. ప్రతిభగల యువనిర్మాతలు డాక్యుమెంటరీలు తీయడానికి ప్రోత్సాహం ఇవ్వడం ఈ పథకాల లక్ష్యం. అని టి. వి. లో చూపబడుతాయి. కీ. శే. రవీంద్రనాథఠాగూర్ రచించిన కథ ఆధారంగా "బంగారు రేఖ" చిత్రాన్ని ఈ సంస్థకు సత్యజిత్ రే నిర్మించి ఇస్తారు.



నూతన నటుడు చంద్రకిరణ్

తెలుగు, హిందీ సినీరంగాలకు పరిచయం అవుతున్న నూతన నటుడు చంద్రకిరణ్. ఇతను హైదరాబాదులో జన్మించారు. బాల్యంనుంచి హిందీ ఉర్దూ భాషలలో నటించేవాడు. బొంబాయిలో కపూర్ అనే రోహి థియేటర్ సిట్యూట్‌లో శిక్షణ పొందాడు. తెలుగు, హిందీ, ఉర్దూ, తెలుగు భాషలలో ధారాళంగా మాట్లాడగలడు. కరాటే, బాక్సింగ్ స్వారీవిద్యలలో శిక్షణ పొందాడు.

"గుప్పెడు మనసు" తెలుగు చిత్రం హిందీలో పునర్నిర్మాణమవుతున్నది. అందులో చంద్రకిరణ్ నటిస్తాడు. దీనికి దర్శకుడు బాలచందర్. తెలుగు చిత్రం "పూజామందిరం"లో నటిస్తున్నాడు. ఈ రెంటికి నిర్మాత ఎం. సంతానంహారెడ్డి.

"ఆంధ్ర భారతావతరణము" సాహిత్య రూపకం ఇటీవల చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ హాలులో ప్రదర్శించబడింది. అందులో పాల్గొన్న నట బృందం

'జగ్గు'లో కృష్ణంరాజు త్రిపాత్రాభినయం

దేవిశ్రీ మూవీస్ వారి "జగ్గు" చిత్రంలో కృష్ణంరాజు మూడు రకాల పాత్రలు పోషిస్తాడు. విజన్ మూటను మోసగించడానికి ఈ వేషాలు వెయ్యవలసివచ్చింది. ఎస్టేటు యజమానిగా, కొంతవేళ ఎస్టేటు కార్మికుడిగా, ఆ పిదప "దేవర్" అనే వ్యక్తిగా నటించాడు. అయితే ఇవి వేరువేరు పాత్రలు కావు. ఈ రహస్యం ముందుగానే పోలీసు అధికారులకు చెప్పాడు.

జంటనగరాలలో ఈ చిత్రం తారకరామ, చిత్రా, సత్యం 70 మి. మీ శ్రీదేవి, మీరా శ్రీరామ థియేటర్లలో శ్రీకాయికృష్ణ ద్వారా విడుదలయింది. సత్యనారాయణ, గిరిబాబు, అల్లురామలింగయ్య, రాజబాబు, జయసుధ, వందిరీబాబు, గీత రోహిణి మొదలగు వారు నటించారు. ఈ చిత్రానికి దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి, నిర్మాత కె. సి. శేఖర్‌బాబు.

ఓం షిర్డీ సాయి ఫిలింస్

లాగడ సంస్థ పిలింస్ బ్యానర్‌లో "ఇంటి-కోడళ్ళు" "ఇల్లు-ఇల్లాలు" "పండంటి కాపురం" లాంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన శ్రీ జి. ఎ. రాజు సుబ్బయ్య, మళ్లీ చిత్ర నిర్మాణానికి రంగప్రవేశం గావించారు.

చిత్రనిర్మాణం చేపట్టే ముందుగా ఓం షిర్డీ సాయి ఆర్ట్స్ ఎడ్యుకేషనల్ సొసైటి పేరుతో ఉత్సాహభరిత సంస్థలలో ఇటీవల నిపుణకళాకారుల శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. శ్రీ బి. సి. సుబ్బారాయుడు అధ్యక్షులు, శ్రీ రామ సుబ్బయ్య కోశాధికారి.

నేటివరకూ జాతికి నీతి—విజ్ఞానాలు పంపుచేరోభివృద్ధి, దేశభక్తిరోభివృద్ధి దృష్ట్యా మంచి శిక్షణతో పటిష్టమయిన తయారు చేయాలన్న ఆశయంతో ఈ కేంద్రాన్ని స్థాపించినట్లు నిర్మాత శ్రీ రామసుబ్బయ్య చెప్పారు. ప్రోత్సాహకులు కూడా ఈ సంస్థలో చేరవచ్చునని.

చేరిన సభ్యులకు సదుపాయానికి కలిగజేసి, మంచి శిక్షణ ఇచ్చి అలాకర్పిడు పొందిన కళాకారులతో వరుసగా చిత్ర నిర్మాణాన్నికొనసాగించాలన్నఆశయాన్ని వ్యక్తపరిచారు శ్రీ రామసుబ్బయ్య. ప్రోత్సాహక నాటకరంగ కళాకారులకు కూడా ఇక మంచిపనికళాకారులనివ్వాలని.

ప్రస్తుతం ఓం షిర్డీ సాయి పిలింస్ బ్యానర్‌తో కొత్తతారా కళాయిక గల తారాగణంతో నిర్మించనున్న వర్ణచిత్రం అక్టోబరు 27వ తేదీ విజయదశమి రోజున ప్రారంభిస్తున్నారు. మూడవ పటిపటులతోపాటు చిత్రపరిక్రమలో కీలక స్థానంలో ఉంటూ ఎంతకాలంగా అమలుజరిపి సంపాదించిన ఒక కొత్త తరహా దర్శకుడికూడా తెలుగుతెరకు పరిచయం చేస్తున్నట్టు నిర్మాత శ్రీరామ సుబ్బయ్య చెప్పారు.

సత్యభామగా నృత్య భంగిమలో మాస్టర్ కళాకృష్ణ

కళాకృష్ణ పారిజాతం

నాలుగు శతాబ్దాలుగా పితాపురము (తూర్పుగోదావరి జిల్లా) కుంతి—మాధవి దేవాలయము ప్రతి సంవత్సరము 9—రాత్రులు నృత్యం చేయబడు సత్యభామ గాథ "నవ జనార్దన పారిజాతం" పేరుతో ఎంతో ప్రసిద్ధి చెందింది. పెండేల నాగమ్మ, పెండేల గంగమ్మ 6.వ వంశస్థులకి చెందిన పెండేల సత్యభామ శిష్యుడైన దాసరి రాజ రామశాస్త్రిగారు శిష్యుడు మాస్టర్ కళాకృష్ణుడు. రవీంద్ర భారతిలో ఇటీవల కళాకృష్ణ నాట్య ప్రదర్శన చేశారు.

మొదటి దరువు "భామయవి పిలుతురే" ప్రారంభమై "బంగారు పూల విమ్మ పూజచేయుదు" అనే శ్రీ కృష్ణాష్టక కీర్తనతో ముగిసింది.

ఈ సందర్భంగా శ్రీ కదలి అప్పారావు దుశ్శాల్వి, పట్టు దోవతులతో పటరాజ రామ కృష్ణ సన్మానించారు. శ్రోతలు కోటా రామ పురావు, డా. పి. ఎస్. ఆర్, అప్పారావు అశీస్సులు పలికారు.

డా. పటరాజ రామ కృష్ణ పట్టు నాంగం వహించారు. కుమారి రమాదేవి గానం చేశారు. మృదంగంపై బలరాం, వయలిన్‌పై మీనాక్షి, వేణువుపై లక్ష్మణదాస్, మరంపై కామేశ్వరరావు, సితారుపై మధు సహకరించి ప్రదర్శనకు శోభను సమకూర్చారు.

—వాసు.

మైలవరం ప్రాజెక్టు నీరు నెల్లూరు జిల్లాకు తరలింపు

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 32

కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలో పెన్నానదిపై నిర్మించిన మైలవరం ప్రాజెక్టునీరు అక్రమంగా అనంతరాలు దృష్టిలో పెట్టుకోకుండా నెల్లూరు జిల్లాకు తరలించడం జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశంమేరకు ఎస్. ఇ. ప్రాజెక్టు 3. ఇ. అదేశంపట్లు తెలియచేసి, క్రమంగా మైలవరం ప్రాజెక్టులో ఉన్న ఒక టి. ఎం. సి. నీరు 300 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు దక్షిణ కాలువగుండా 8 కి. మీ పరిధి వరకు అక్కడ కాలువగట్టును తెగవరికి పెన్నాకు తరలించారు.

మైలవరం ప్రాజెక్టుక్రింద 22 చేల ఎకరాలలో వేరుశెనగ పండను దక్కించుకోవడానికి కావలసిన నీటిని నెల్లూరు జిల్లాకు మళ్లించడంలోగల కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పడిపోయిన 500 క్యూసెక్కుల నీటిని పెన్నానది పూర్తిగా కాపాడుకోగా మళ్ళీ 500 క్యూసెక్కులను వదలాలని ప్రభుత్వానికి ఎగ్జిక్యూటివు ఇంజనీరు కోరవలసింది.

తుంగభద్ర ప్రాజెక్టు అలమటి నీటిని మైలవరం ప్రాజెక్టుకు వదలవలసియున్నప్పటికీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల గోడు

కడప జిల్లా ప్రొద్దుటూరు సాంఘిక గవర్నమెంటు బాయిస్ హైస్కూలు విద్యార్థులు తమ పాఠశాలలో విద్యకొరత, టీచర్ల కొరత, ఫర్నీచర్, ఫ్లోరింగ్ కొరత లేకుండా చేయాలని కోరారు. వీరు విద్యార్థి పెద్ద రితన్ వ్యాయకర్తలతో కలసి కలెక్టరు అహిష్కరించారు.

భూతవైద్యురాలి అరెస్టు

వనిక్, సెప్టెంబరు 22

భూతవైద్యం చేసే ఒక స్త్రీని 14 మంది పురుషులు నగ్నంగా ఊరేగించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఆమె వయసు 40 ఏళ్ళు ఉంటాయి. ఇద్దరు భర్తలు కొంతమంది స్త్రీలు అరెస్టయినవారిలో ఉన్నారు.

సిటి సివిల్ కోర్టు

మద్రాసు

(VI అసిస్టెంటు జడ్జి)

(సమ్మరీస్యూట్ అండర్ OR. XXXVII, రూల్ 2 సి. పి. సి.)

O. S. No. 7206 of 1981

శ్రీ రాజ గోపాల బిల్డర్స్ ప్రేడర్స్ వారి ఎదిరి

కె. హనుమారెడ్డి, ప్రా. హిందుస్థాన్ మెటల్ వర్క్స్, 1/392 ఎన్, గాంధి నగర్, (యెర్రముక్కపల్లి) కడప, ఆం. ప్ర. — ప్రతివాది.

రు. 9700 మరియు ఖర్చులను రాబట్టుకొనుటకు దాఖలైన పై దావా విచారణ VI అసిస్టెంటుజడ్జివారియెదుట 8.10 1982 నకు వాయిదా అయి ఉన్నది. నీవు పదిదినముల లోగా హాజరై తెలియవర్చుకోవలెను లేనిచో నీ వలోక్షమున కేసు విచారణ జరిపి నిర్ణయించబడును.

టి. వి. వి. గోపాలస్వామి & ఏ. మత్యాలు

వాది తరపు న్యాయవాదులు

సంపూర్ణ ఆరోగ్యం పొందండి



అన్ని విధములైన నుభ్యాసులు, నరముల బలహీనతకు ఆధునిక వరికరాల ద్వారా చికిత్సకు వెంటనే డాక్టర్ రాజా (గుప్త [illegible]) ను సంప్రతించండి. అర్జెంటు [illegible] సమయం చెయను వేళలు: ఉదయ [illegible] 3 గంటలు.

రాజా [illegible]

కాచిగూడ [illegible] వద్ద, హైదరాబాద్. [illegible] 62519

Dr. KAJA (M A)

శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం

వేలం ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు తాలూకా ఆ. అన్నవరంగ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానము తాలూకు ఈ దిగువ ఉదహరించిన సామాన్లు 6—10—1982వ తేది మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగవేలంలో విక్రయించబడును.

1.	భారీ వంటచెఱకుపుల్లలు సుమారు	418
2.	భారీ గోడుపుల వంటలు.	140
3.	ఎర్రగోడుపు పొట్టు (పిండితో కలిపినది)	కేజీలు 1066—000
4.	పశ్చిమద్యం	197—000
5.	పశ్చిమద్యారం	2—250

షరతులు

1. పాటదారులు స్థైర్యపరిచిన సొమ్ము రు. 1-కి. రు. 200లు ప్రదేశమునకు వెళ్లలేకపోతే. పాట్లు పాటదారుని ధరావత్తు తప్పు పోతాడన వారి ధరావత్తులను పాటఖారుచు వెంటనే తిరిగి వారను యివ్వబడును.
2. మొదటి పాటదారుడు పాట ముగిసిన వెంటనే పాట మొత్తం సొమ్ములో 2/3 వంతు సొమ్ము చెల్లించవలెను. కమీషనరు, దేవాదాయశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి అనుమతి లభించినట్లు తెలియ జేసిన వెంటనే మిగిలిన సొమ్మును పూర్తిగా చెల్లించి వరుకుడెలివరీ తీసుకొనవలెను.
3. మిగిలిన నిబంధనలు, షరతులు దేవస్థానం ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

టి. కేశవులు

కార్యనిర్వహణాధికారి

రాజధాని వార్తలు

నగర కళాశాలవద్ద పోలీసు లాఠీఛార్జి పై దర్యాప్తునకు విజ్ఞప్తి

అన్వారుల్ ఉలూమ్ లా కాలేజింగ్ కాలేజదగ్గర 16 వ రాత్రి పోలీసు లాఠీఛార్జి జరిగింది. దీనిలో చాలామంది విద్యార్థులు గాయపడ్డారు. ఏ కారణం లేకుండా పోలీసులు ఈ లాఠీఛార్జి జరిపినారు. కొంతమంది లోకల్ పీపుల్సు ఈ రహస్యాన్ని దాచిపెట్టాలని చూస్తున్నారు. కేవలం లాఠీఛార్జి జరిపిన పోలీసులపై చర్యతీసుకోగలరని, వారిని "సస్పెండ్" చేయగలరని పోలీసు కమీషనర్‌కు విన్నవించుకున్నారు. హైదరాబాదు యూత్ అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ మహ్మద్ కరాతి అలీ లిటరరీ సెక్రటరీ శ్రీ రషీద్ రహబరీ విజ్ఞప్తి చేశారు.

ఎస్. టి. సి. సిబ్బంది కొత్త కార్యవర్గం

ఎ. పి. ఎస్. టి. సి సిబ్బంది సర్వసభ్య సమావేశంలో ఈ కింది వారి కార్యవర్గాలు ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ టి. ఎస్. రామారావు ఉపాధ్యక్షులు శ్రీ కె. సమీద్, శ్రీ ఎస్. రాజేంద్రకుమార్, ప్రధానకార్యదర్శి, శ్రీ డి. రుద్రముని సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ నాగమురళి అర్గనైజింగ్ శ్రీ అజిత్ పాగిరి, కోశాధికారి శ్రీ కె. వి. విజయరాజు. పరోక్షగ్గరు సభ్యులు ఎన్నికయ్యారు.

శరన్నవరాత్రులలో చండీయాగం

మలకపేట ఇంటి నెం. 16,2 674—6-బి పారిజాత నిలయంలో శ్రీ విద్యానందనాథ ధర్మ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబరు 17 నుండి 26వరకు సద్గురు శ్రీ విద్యానందనాథ నామధేయ శ్రీ తుంగల వెంకట కృష్ణశర్మ ఆధ్వర్యాన సారం సంస్థ ఆవరణలో పారాయణ జప పూజలతో బాటు చండీ యాగం జరుగుతుంది.

దసరాలో రామాయణ వేళా

నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఏటాజరిగే రామాయణ మేళా ఈ సంవత్సరం అక్టోబరు 17వ మొదలయి 27 వరకు జరుగుతుందని రామాయణ మేళా సమితి గౌరవ కార్యదర్శి శ్రీ రాం విలాస్ మొదాని తెలియజేశారు.

ఆంధ్రవిద్యాలయ విద్యార్థి సంఘం

అధ్యక్షుడు శ్రీ కె. రత్నాకరరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. రాంరెడ్డి, అదనపు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. కరుణాకర్ రెడ్డి, ఐదవ కార్యదర్శి శ్రీ మురళీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వేణుమాధవ, కల్చరల్ ఎం. శేఖర్ రెడ్డి, లిటరరీ ఎ. రాజశేఖర్ రెడ్డి, క్రీడలు శ్రీ జి. [illegible] రెడ్డి, వీరంధరు ఎస్, ఎస్. యు. డి. [illegible] తెలిపారు.

జగ్‌జీవన్‌రాం కాలేజి విద్యార్థి సంఘం

అధ్యక్షులు శ్రీ పి. ఆ. రెడ్డి, వైస్ ప్రెసిడెంటు శ్రీ డి. మోహన్ సి కుమార్, ప్రధాన కార్యదర్శి గోపీచంద్, సంయుక్త కార్యదర్శి శ్రీ సంతోష్ కుమార్, కల్చరల్ సదానంద, డెబ్యు పరమేశ్వర్‌సింగ్.

పోలీసు ప్రధాన కార్యాలయంలో చోరీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12.

ఢిల్లీ పోలీసు కమీషనర్ శ్రీ కిషన్ రంగ్‌లాల్ పోలీసు ప్రధాన కార్యాలయంలో 1100 రూపాయలు దొంగతనం జరిగిన విషయం నేడిక్కడి తెలిసింది.

పోలీసు కమీషనర్ రహస్యకోశాగారంనుంచి ఈ విధంగా డబ్బు మాయం కావడం ఇదే ప్రథమం. ఆదివారం నాడు రోజుల క్రితం చోరీ జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. (హి.స)

రోడ్డు వాడకందారులారా!

రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద జాగ్రత్త!



కాపలాదారు లేని లెవెల్ క్రాసింగు వద్ద నిలబడండి.

రెండు వైపులా చూసి నమ్మకంగా రైలు శబ్దాన్ని గమనించండి.

రైలు రాకుండా వుంటేనే దాటి వెళ్లండి.

మోటారు బండ్ల డ్రైవర్లు కాపలాదారు లేని లెవెల్ క్రాసింగు సమీపిస్తున్నప్పుడు రైలు దారికి రెండు వైపులా గమనించి, రైలు బండ్లేవీ రాకుండా దారి నిరాటంకంగా ఉన్నప్పుడే లెవెల్ క్రాసింగును దాటవలసిందిగా మోటారు వాహనాల చట్టం నిర్దేశిస్తున్నది.

మీ క్షేమాన్ని, మీ వాహనం లోని ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ముందు జాగ్రత్తలు తీసుకోండి. తద్వారా క్షేమంగా గాయపరచేవి, విలువయిన ప్రాణాలు తీసేటువంటి లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను అరికట్టండి.

దక్షిణ మధ్య రైల్వే భద్రతా శాఖ వారిచే జారీ చేయబడినది.

Printed and Published for [illegible] Private Ltd., by S. Nageswara Rao, [illegible] Bagh, Hyderabad-29, [illegible] Phones, 36992, 35867